# వేగుచుక్క

పీడిత ప్రజల గొంతుక...

TELUGU DAILY NEWS

www.veguchukkanews.com

నిజామాబాద్ డిసెంబర్ 26 గురువారం 2024

వెల: రూ.3/- పేజీలు : 4 సంపుటి:02 సంచిక: 159

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD





## వాజ్‌పేయ్‌కు ప్రముఖుల నివాళి

న్యూఢిల్లీ:దివంగత ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతి సందర్భంగా ఢిల్లీలోని 'సదైవ్ అటల్' వద్ద ప్రధాని నరేంద్ర మోదీ ఆయనకు నివాళులర్పించారు. దేశానికి వాజ్‌పేయి చేసిన స్మారక సేవలను, ఆయనతో దిగిన ఫోటోలను ఈ సందర్భంగా ప్రధాని పంచుకున్నారు. 'ఈ రోజు డిసెంబర్ 25 మనందరికీ చాలా ప్రత్యేకమైన రోజు. మన దేశ మన ప్రియతమ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి 100వ జయంతిని జరుపుకుంటున్నాం. ఎంతో మందికి స్ఫూర్తిగా నిలిచే రాజనీతిజ్ఞుడిగా ఆయన నిలిచారు' అంటూ మోదీ పేర్కొన్నారు. ఇక, ప్రదానితోపాటు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ఉపరాష్ట్రపతి జగ్‌దీప్ ధన్‌ఖడ్, పలువురు కేంద్రమంత్రులు, రాజకీయ నాయకులు వాజ్‌పేయీకి నివాళులర్పించి

## చెరువులో ఎస్సై మృతదేహం.. వెలికితీసిన రెస్క్యూ బృందాలు



**కామారెడ్డి:** కామారెడ్డి జిల్లాలో అదృశ్యమైన భిక్కనూరు ఎస్సై సాయికుమార్ మృతదేహం లభ్యమైంది. సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి పెద్ద చెరువులో ఆయన మృతదేహాన్ని రెస్క్యూ బృందాలు వెలికితీశాయి. బుధవారం రాత్రి అదే చెరువు నుంచి కానిస్టేబుల్ శ్రుతి, సహకార సంఘం ఆపరేటర్ నిఖిల్ మృతదేహాలను బయటకు తీశారు.ఎస్సై సాయికుమార్‌తో పాటు బీబీపేట ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి, బీబీపేట సహకార సంఘంలో ఆపరేటర్‌గా పనిచేస్తున్న నిఖిల్ అనే యువకుడు ఒకేసారి అదృశ్యమైన ఘటన కలకలం సృష్టించించిన విషయం తెలిసిందే. అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు ఒడ్డున వారి వస్తువులు కనిపించడంతో పోలీసులు చెరువులో బుధవారం రాత్రి గాలింపు చేపట్టారు. అర్ధరాత్రి సమయానికి శ్రుతి, నిఖిల్ మృతదేహాలు చెరువులో లభ్యమయ్యాయి. జిల్లా ఎస్పీ సింధుశర్మ ఆధ్వర్యంలో పోలీసులు.. ఎస్సై ఆచూకీ కోసం గాలింపు చేపట్టగా గురువారం ఉదయం ఆయన మృతదేహం లభ్యమైంది. ఎస్సై సాయికుమార్ సెల్‌ఫోన్ బుధవారం మధ్యాహ్నం మూడు గంటల నుంచి స్విచ్‌ఆఫ్ రావడంతో పోలీసు అధికారులు ఆయన కోసం ఆరా తీయడం ఆరంభించారు. బీబీపేట ఠాణాలో పనిచేస్తున్న కానిస్టేబుల్ శ్రుతి బుధవారం ఉదయం విధులు ముగించుకుని ఇంటికి వెళ్తున్నట్లు స్టేషన్లో చెప్పి బయటికి వచ్చారు. మధ్యాహ్నమైనా కుమార్తె రాకపోవడంతో గాంధారి మండలం గుర్జాల్‌లో ఉంటున్న ఆమె తల్లిదండ్రులు బీబీపేట పోలీసులకు సమాచారం ఇచ్చారు. స్టేషన్ నుంచి ఎప్పుడో వెళ్లిపోయినట్లు వారు తెలపడంతో ఆందోళన చెందిన శ్రుతి తల్లిదండ్రులు వెంటనే అధికారులను సంప్రదించారు. ఆమె ఫోన్ సిగ్నల్ ఆధారంగా సదాశివనగర్ మండలం అడ్లూర్ ఎల్లారెడ్డి చెరువు వద్ద ఉన్నట్లు గుర్తించారు. ఎస్పీ ఆధ్వర్యంలోని పోలీసులు హుటాహుటిన అక్కడికి చేరుకున్నారు. బుధవారం రాత్రి 11 గంటల ప్రాంతంలో చెరువు వద్ద కానిస్టేబుల్ శ్రుతి సెల్‌తోపాటు బీబీపేటకు చెందిన నిఖిల్ సెల్ కూడా దొరికింది. భిక్కనూరు ఎస్సై సాయికుమార్‌కు చెందిన కారు, పాదరక్షలు, నిఖిల్ పాదరక్షలూ కనిపించాయి. అనుమానంతో చెరువులో గాలించడంతో బుధవారం రాత్రి శ్రుతి, నిఖిల్.. గురువారం ఉదయం సాయికుమార్ మృతదేహాలు లభ్యమయ్యాయి.



## పుష్ప-2 చిత్ర యూనిట్ రూ.2 కోట్ల సాయం

**నేడు తెలంగాణ ముఖ్యమంత్రితో సినీ ప్రముఖుల సమావేశం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖులు గురువారం సమావేశం కానున్నారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది.**

హైదరాబాద్:ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో సినీ ప్రముఖులు గురువారం సమావేశం కానున్నారు. సంధ్య థియేటర్ వద్ద తొక్కిసలాట, అల్లు అర్జున్ అరెస్ట్ అనంతర పరిణామాల నేపథ్యంలో ఈ సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. తాజా పరిణామాలు, చిత్ర పరిశ్రమ అభివృద్ధి తదితర అంశాలపై ఇందులో చర్చించే అవకాశం ఉంది. నిర్మాత, ఫిల్మ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్(ఎఫ్‌డీసీ) ఛైర్మన్ దిల్‌రాజు ముఖ్యమంత్రిని కలిసి చర్చించిన తర్వాత రేవంత్ ఈ సమావేశానికి సానుకూలత వ్యక్తం చేశారు. సినీ ప్రముఖులతో కూడా మాట్లాడిన దిల్‌రాజు గురువారం ఉదయం పది గంటలకు సమావేశం ఉంటుందని మీడియాకు తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, రోడ్లు-భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరులు సమావేశంలో పాల్గొనే అవకాశం ఉంది. సీఎంతో సమావేశానికి ఆహ్వానం అందినట్లు సినిమా రంగానికి చెందిన ముఖ్యులు నిర్ధారించారు. సినిమా పరిశ్రమకు ప్రభుత్వం నుంచి ఎప్పుడూ ప్రోత్సాహం ఉంటుందని, అయితే పేదల ప్రాణాలను పణంగా పెట్టి కాదని శనివారం శాసనసభలో ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సంధ్య థియేటర్ వద్ద ఏం జరిగిందన్నది తెలియజేయడమే కాకుండా ప్రభుత్వ వైఖరిని తెలియజేశారు. అదే రోజు రాత్రి అల్లు అర్జున్ విలేకరుల సమావేశం పెట్టి మాట్లాడడం సినీ పరిశ్రమతోపాటు వివిధ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. దీని తర్వాత అల్లు అర్జున్‌కు పోలీసులు మళ్లీ నోటీసు ఇచ్చి విచారణకు పిలిచారు. ఇక నుంచి బెనిఫిట్‌షోల విషయంలో ప్రభుత్వం ఆచితూచి వ్యవహరిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు. మరికొందరు మంత్రులు కూడా గట్టిగా స్పందించడంతో వివాదం మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని దిల్‌రాజుతో సహా కొందరు సినీ ప్రముఖులు ముఖ్యమంత్రితో మాట్లాడగా సమావేశం ఏర్పాటు చేసి చర్చించడానికి సానుకూలత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ నాయకులెవరూ ఈ అంశం గురించి ఎక్కడా మాట్లాడవద్దని మంగళవారమే పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ మౌఖికంగా ఆదేశాలు జారీ చేశారు.

## అకాల వర్షానికి తడిసిన ధాన్యం



**ఏటూరునాగారం:** ఏటూరునాగారం మండలంలోని ఏజెన్సీలో బుధవారం కురిసిన అకాల వర్షానికి దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వందలెకరాల దాన్యం కొనుగోలుకు నోచుకోక తడిసి ముద్దాయ్యాయి. ఏటూరునాగారం, చిన్నబోయినపల్ల, ఆకులవారిఘణపురం, ఎక్కెల, శంకరాజుపల్లి, రామన్నగూడెం,రాంనగర్‌లో దాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యాన్ని తీసు కువచ్చి 15రోజులు గడుస్తున్న కొనుగోలు కేంద్రాల నిర్వహకులు కొనుగోలు చేయడంలో అలసత్వం వహించడంతో కురిసిన అకాల

వర్షానికి దాన్యం బస్తాలు తడవడంతో అన్నదాతలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. పంటను పండించడంలో ఓ కష్టమైతే కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చాక దాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద కొనుగోలు ఆలస్యం కావడంతో వాటిని కాపాడుకోవడంలో తీవ్ర ఇబ్బంది పడుతున్నామని త్వరగా కొనుగోలు చేసి ఆదుకోవాలని ఏజెన్సీ ప్రాంత రైతులు వేడుకొంటున్నారు

## భక్తులతో కిటకిటలాడిన ఇంద్రకీలాద్రి



అమరావతి: భవానీ దీక్షల విరమణ చివరి రోజు కావడంతో విజయవాడలోని ఇంద్రకీలాద్రి భక్తులతో కిటకిటలాడింది. బుధవారం తెల్లవారుజాము నుంచే భవానీ భక్తులు కృష్ణానది ఒడ్డున స్నానం ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అన్ని క్యూలైన్‌లల్లో ఆలయ అధికారులు భక్తులకు ఉచిత దర్శనం కల్పించారు. క్యూలో నిలుచున్న భక్తులకు 2 నుంచి 3 గంటల సమయం పడుతుందని ఆలయ అధికారులు వివరించారు.అమ్మవారి దర్శనం అనంతరం భవానీ ఘాట్, పున్నమి ఘాట్, సీతమ్మవారి పాదాల సమీపంలో ఏర్పాటుచేసిన తాత్కాలిక కేశఖండన శాల వద్ద దీక్షాదారులు తలనీలాలు సమర్పించుకున్నారు. తెలుగు రాష్ట్రాలతో పాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర, ఒడిశా నుంచి భవానీలు ఇంద్రకీలాద్రికి తరలివచ్చారు.భవానీ దీక్షాదారులు వయసుతో తారతమ్యం లేకుండా ఏడు కిలోమీటర్లు గిరి ప్రదక్షిణ చేశారు.



# క్రైస్తవ మిషనరీల సేవలే పథకాలకు స్ఫూర్తి

మెదక్: పేదలకు, ఏ దిక్కూ లేని వారికి ఏసు ప్రభువే దిక్కు అని, ఆనాడు క్రైస్తవ మిషనరీ సంస్థలు గొప్ప విద్య, వైద్య సేవలందించాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు. సేవ అంటే ఇలా ఉండాలని.. ఆ సంస్థలు చూపించిన బాటలోనే తమ ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్, రాజీవ్ ఆరోగ్యశ్రీ వంటి పథకాలను ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. 1914లో ఆకలితో అలమటిస్తున్న మెతుకుసీమ ప్రజలకు పని కల్పించి, భోజనం అందించి.. మెదక్ చర్చి నిర్మాణం చేపట్టారని, 2009లో కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలులోకి తెచ్చిన 'జాతీయ ఉపాధి హామీ' పథకానికి చర్చి నిర్మాణ నేపథ్యమే స్ఫూర్తి అని తెలిపారు. మెదక్‌లో ప్రసిద్ధిగాంచిన కేథడ్రల్ చర్చి శతాబ్ది ఉత్సవాలు, క్రిస్మస్ వేడుకలకు ముఖ్యమంత్రి బుధవారం హాజరై ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించడానికి ఆ ప్రభువు, భక్తుల నుంచి సంపూర్ణమైన ఆశీర్వాదాన్ని మంత్రివర్గం కోరుకుంటోందని తెలిపారు. మెదక్ చర్చితో తనకు గొప్ప అనుబంధం ఉందని, పీసీసీ అధ్యక్షుడి హోదాలో ఇక్కడికి వచ్చినప్పుడు.. వచ్చే ఏడాది ముఖ్యమంత్రి హోదాలో తప్పకుండా వస్తానని భక్తులకు ఆనాడు మాట ఇచ్చానని అన్నారు. ఇప్పుడు చర్చి శతాబ్ది ఉత్సవాలు, క్రిస్మస్ వేడుకలకు రావడం సంతోషంగా ఉందని చెప్పారు. మెదక్ చర్చి తెలంగాణకే గర్వకారణమన్నారు. చర్చి అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు విజ్ఞప్తి మేరకు నిధులు విడుదల చేసినట్లు తెలిపారు. అనంతరం చర్చిలో మెదక్ సీఎస్ఐ డయాసిస్ ఇన్‌ఛార్జి బిషప్ రైట్ రెవరెండ్ డా.రుబెన్ మార్క్ ఆశీర్వాదం అందజేశారు.వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు అంతకుముందు మెదక్ జిల్లా పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి వద్ద ఉన్న ప్రసిద్ధ పుణ్యక్షేత్రం ఏడుపాయల వనదుర్గామాతను ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దర్శించుకుని, పూజలు చేశారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు కొండా సురేఖ, దామోదర్ రాజనర్సింహ, పొంగులేటి శ్రీనివాసరెడ్డిలతో కలిసి సీఎం హెలికాప్టర్‌లో ఏడుపాయలకు చేరుకున్నారు. వీరికి దేవాదాయశాఖ అధికారులు, వేదపండితులు, అర్చకులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం అమ్మవారికి సీఎం పట్టువస్త్రాలు సమర్పించారు. పూజల అనంతరం ఆలయ మండపంలో సీఎంకు అర్చకులు వేదాశీర్వచనాలు, తీర్థప్రసాదాలు అందజేశారు. మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్‌రావు సీఎంకు అమ్మవారి జ్ఞాపికను అందజేశారు.

రూ.324 కోట్ల పనులకు శంకుస్థాపన

ఏడుపాయల ఆలయ ప్రాంగణం, మెదక్ చర్చి వద్ద రూ.324.94 కోట్లతో చేపట్టే పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. మెదక్‌లో రూ.5 కోట్లతో నిర్మించే ఇందిరా మహిళాశక్తి భవనం, రూ.52.76 కోట్లతో తండాల అనుసంధానం, తారు రోడ్లు, వంతెనల నిర్మాణం, పొడ్చన్‌పల్లి తండా నుంచి నాగ్సాన్‌పల్లి మీదుగా ఏడుపాయల వరకు రూ.35 కోట్లతో నిర్మించనున్న తారు రోడ్డు, రామాయంపేటలో రూ.203 కోట్లతో నిర్మించనున్న యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాల భవన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. స్వయం సహాయక సంఘాల మహిళలకు రూ.102.37 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కును అందజేశారు.

తెలంగాణకే తలమానికం

'తెలంగాణకే తలమానికం మెదక్ చర్చి. పవిత్ర క్రిస్మస్ శుభతరుణంలో 100 ఏళ్లు పూర్తిచేసుకున్న ఈ కరుణామయుడి నిలయాన్ని సందర్శించడం, మీ అందరితో కలిసి ప్రార్థనల్లో పాల్గొనడాన్ని అదృష్టంగా భావిస్తున్నాను' అని చర్చి సందర్శకుల పుస్తకంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రాశారు. ఆయా కార్యక్రమాల్లో మెదక్, జహీరాబాద్ ఎంపీలు రఘునందన్‌రావు, సురేశ్‌షెట్కార్, ఎమ్మెల్యేలు సంజీవరెడ్డి, లక్ష్మీకాంతరావు, మదన్‌మోహన్‌రావు, మాజీ ఎమ్మెల్యేలు మైనంపల్లి హన్మంతరావు, మదన్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు నీలం మధు, కలెక్టర్ రాహుల్‌రాజ్ పాల్గొన్నారు.

సీఎంకు కాంగ్రెస్ నేతల క్రిస్మస్ శుభాకాంక్షలు

హైదరాబాద్: క్రిస్మస్ పండుగ సందర్భంగా పలువురు నేతలు బుధవారం సీఎం రేవంత్‌రెడ్డి నివాసానికి వెళ్లి శుభాకాంక్షలు తెలిపారు. వైద్యశాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మల్లురవి, మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ తదితరులు సీఎం నివాసానికి వచ్చినవారిలో ఉన్నారు. వారిని చూసి గర్వపడుతున్నాను: సీఎంట్రాన్స్‌జెండర్స్ సాధారణ జనజీవనప్రవంతిలో కలసి పనిచేసేందుకు ముందుకు రావాలని సీఎం రేవంత్‌రెడ్డి కోరారు.

**పేదలకు, ఏ దిక్కూ లేని వారికి ఏసు ప్రభువే దిక్కు అని, ఆనాడు క్రైస్తవ మిషనరీ సంస్థలు గొప్ప విద్య, వైద్య సేవలందించాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కొనియాడారు.**



**సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి మెదక్ కేథడ్రల్ చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు ఏడుపాయల వనదుర్గమ్మకు పట్టువస్త్రాల సమర్పణ**



2లో

## హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్‌రెడ్డి

పండుగలకు కనీసం బట్టలు కూడా ఇవ్వలేని కాంగ్రెస్ : ఎమ్మెల్సీ కవిత



2లో

## ఐఫోన్ 15..

రూ.26999కే..

ఫ్లిప్‌కార్టు బంపర్ ఆఫర్



2లో

## కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది : అతిషి

వేగుచుక్క
పీడిత ప్రజల గొంతుక...

# హామీలు అమలు విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం

**హైదరాబాద్:** ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని అమలు చేయడంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు. మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే. తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు. తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేదయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

# ఐఫోన్ 15.. రూ.26999కే.. ఫ్లిప్‌కార్డు బంపర్ ఆఫర్

**న్యూఢిల్లీ:** ఈ పేరు గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. గ్లోబల్ టెక్ దిగ్గజం ఆపిల్ సంస్థకు చెందిన ఐఫోన్లను కొనుగోలు చేయాలని ప్రతి ఒక్కరూ కలలు కంటుంటారు. అయితే, ఆ కలలు అందరికీ నెరవేరవు. అందుకు కారణం సాధారణ ఫోన్లతో పోలిస్తే ఐఫోన్ ధరలు చాలా ఎక్కువగా ఉండడమే. దీంతో కొందరు బెస్ట్ డిస్కౌంట్స్ కోసం ఎదురుచూసి వాటిని సొంతం చేసుకుంటుంటారు. అలాంటి వారికి ఓ గుడ్ న్యూస్. గతేడాది మార్కెట్‌లోకి వచ్చిన ఐఫోన్ 15 (128)పై ప్రముఖ ఈ కామర్స్ సంస్థ ఫ్లిప్‌కార్ట్ ఊహించని డీల్‌ను ప్రకటించింది. రూ.69,990 విలువైన ఈ ఫోన్‌ను రూ.27వేలకే అందిస్తోంది. సాధారణంగా 15 128 ధర రూ.69,990. ఈ ప్రీమియం డివైజ్ ఇప్పుడు పలు డిస్కౌంట్లు, ఎక్స్ఛేంజ్ ఆఫర్‌లను కలుపుకుని కేవలం రూ. 26,999కే ఫ్లిప్‌కార్ట్‌లో అందుబాటులో ఉంది. ఎక్స్ఛేంజ్‌లో గరిష్ఠంగా రూ.31,500 వరకు ఆదా చేసుకునే అవకాశాన్ని ఫ్లిప్‌కార్ట్ కల్పించింది. అందుకోసం మనం ఐఫోన్ 14ను ఎక్స్‌ఛేంజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇలా చేస్తే ఈ స్మార్ట్‌ఫోన్‌ను రూ. 26,999కే మీ సొంతం చేసుకోవచ్చు. ఎక్స్ఛేంజ్ ఆఫర్ మినహాయింపుతో అయితే గరిష్ఠంగా 16 శాతం తగ్గింపుతో రూ.58,499కు ఫోన్ లభిస్తోంది. అంతేకాదండోయ్.. దీనిపై ఫ్లిప్‌కార్ట్ 'మినిట్స్' డెలివరీ సేవను కూడా అందిస్తోంది. ఎంపిక చేసిన ప్రదేశాల్లో కేవలం 14 నిమిషాల్లోనే ఈ ఫోన్‌ను డెలివరీ చేయనున్నట్లు వెల్లడించింది. అయితే ఇందుకోసం అదనపు ఛార్జీలు వర్తిస్తాయి. ఈ ఆఫర్ డిసెంబర్ 20 నుంచి 25 వరకు మాత్రమే అందుబాటులో ఉంది. నేటితో ఈ ఆఫర్ ముగియనుంది.

# ఏపీ ఫైబర్ నెట్ ఉద్యోగులకు షాక్.. 410 మంది తొలగింపు.. ఛైర్మన్ సంచలన నిర్ణయం

ఏపీ ఫైబర్ నెట్ ప్రక్షాళన దిశగా ఛైర్మన్ జీవీ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించిన 410 మంది ఉద్యోగులను తొలగిస్తున్నట్లు ప్రకటించారు. వైసీపీ నేతల సిఫార్సు మేరకు నిబంధనలకు విరుద్ధంగా వీరిని నియమించారన్న జీవీ రెడ్డి.. లీగల్ నోటీసులు ఇచ్చి వివరణ కోరనున్నట్లు చెప్పారు. ఆఫర్ లెటర్లు, అపాయింట్‌మెంట్ లెటర్లు లేకుండానే ఉద్యోగాలు ఇచ్చారని.. ఉద్యోగాలు ఇక్కడ.. ఉద్యోగులు ఎక్కడో అనేట్టుగా వ్యవహారం నడిచిందని జీవీ రెడ్డి ఆరోపించారు.



ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఫైబర్‌నెట్ ప్రక్షాళన దిశగా కీలక నిర్ణయం తీసుకున్నారు. ఏపీ ఫైబర్ నెట్ నుంచి 410 మంది ఉద్యోగులను తొలగిస్తామని ఏపీ ఫైబర్‌నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి ప్రకటించారు. మంగళవారం విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించిన జీవీ రెడ్డి.. ఏపీ ఫైబర్ నెట్‌ను ప్రక్షాళన చేస్తున్నట్లు తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో అర్హత లేని వారిని ఫైబర్ నెట్ ఉద్యోగులుగా నియమించారన్న జీవీ రెడ్డి.. వైసీపీ నేతల ఆదేశాలతో అక్రమంగా ఉద్యోగాలు ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలోనే గత వైసీపీ ప్రభుత్వంలో నిబంధనలకు విరుద్ధంగా నియమించిన 410 మంది ఉద్యోగులను ఫైబర్ నెట్ నుంచి తొలగిస్తామని జీవీ రెడ్డి ప్రకటించారు. అలాగే మరో 200 మందిని కూడా తొలగించనున్నట్లు వెల్లడించారు.

2016-19 మధ్య 108 మంది ఉద్యోగులతో ఫైబర్ నెట్ నడిచిందన్న జీవీ రెడ్డి.. అప్పట్లో ఫైబర్ నెట్‌కు 10 లక్షల కనెక్షన్లు ఉండేవన్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వా 2019-24 మధ్య ఫైబర్ నెట్ ఉద్యోగుల సంఖ్యను 1360కి పెంచారని..కనెక్షన్లు ఐదు లక్షలకు పడిపోయాయని జీవీ రెడ్డి ఆరోపించారు. బిజినెస్ పెరగక.. నష్టాలు వచ్చాయని మండిపడ్డారు. వైసీపీ హయాంలో తీసుకున్న ఉద్యోగుల్లో వైసీపీ నేతల సిఫార్సుతో ఎక్కువ మంది వచ్చారని.. నిబంధనలు విరుద్ధంగా ఆఫర్ లెటర్, అపాయింట్‌మెంట్ లెటర్ కూడా లేకుండా ఉద్యోగాలిచ్చారని ఆరోపించారు. వైసీపీ నియమించిన సిబ్బందిలో కొంతమంది అప్పటి మంత్రులు, ఎమ్మెల్యేలు, వైసీపీ నేతల ఇళ్లల్లో పనిచేశారని.. వారికి ఫైబర్ నెట్ నుంచి వేతనాల పేరిట కోట్ల రూపాయల దుర్వినియోగం జరిగిందని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి ఆరోపించారు.

వైసీపీ తీరుతో ఫైబర్ నెట్ దివాళా తీసే పరిస్థితికి వచ్చిందన్న ఆయన.. ఫైబర్ నెట్ ఉద్యోగులకు లీగల్ నోటీసులు ఇస్తామని తెలిపారు. లీగల్ నోటీసులు

ఇచ్చి వివరణ కోరతామని.. అలాగే ఇకపై ఫైబర్ నెట్ అవసరాల మేరకు మాత్రమే ఉద్యోగులను తీసుకుంటామని స్పష్టం చేశారు. మరోవైపు రామ్‌గోపాల్ వర్మ వ్యూహం సినిమా చెల్లింపులపైనా జీవీ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. డబ్బు చెల్లించాలని రామ్‌గోపాల్ వర్మకు నోటీసులు ఇచ్చామన్న ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్.. 15 రోజుల గడువు ఇచ్చినట్లు తెలిపారు. గడువులోగా డబ్బు చెల్లించకపోతే పోలీసులకు ఫిర్యాదు చేస్తామన్నారు.

# కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుంది : అతిషి

న్యూఢిల్లీ: కావాలనే బీజేపీ కుట్రలు చేస్తుందని, పత్రికల్లో వచ్చిన పబ్లిక్ నోటీసులు తప్పుడువని, అదంతా బీజేపీ కుట్ర అని ఢిల్లీ ముఖ్యమంత్రి అతిషి అన్నారు. ఆప్ ప్రభుత్వాన్ని బ్లేమ్ చేయడం కోసం బీజేపీ నేతలు కొంతమంది అధికారులపై ఒత్తిడి తెచ్చి ఆ పబ్లిక్ నోటీస్‌లు వచ్చేలా చేశారని ఆమె ఆరోపించారు. మహిళా సమ్మాన్ యోజన, వృద్ధులకు ఉచిత వైద్యం అందించే సంజీవని యోజన పథకాలను నోటిఫై చేయలేదని ఇవాళ ఢిల్లీ ప్రభుత్వం పబ్లిక్ నోటీస్ రిలీజ్ చేసింది. ఆ నోటీస్ ఢిల్లీలోని అన్ని ప్రధాన పత్రికల్లో అచ్చయ్యింది. దాంతో ఎన్నికల్లో ఓట్ల కోసం హామీలు ఇచ్చిన కేజ్రీవాల్.. ఇప్పుడు వాటిని తుంగలో తొక్కుతున్నారని, మహిళా సమ్మాన్ యోజన పథకాన్ని నోటిఫై చేయలేదని ఆప్ సర్కారు పబ్లిక్ నోటీస్ ఇవ్వడం ద్వారా ప్రజలకు ఇచ్చిన మాట తప్పిందని బీజేపీ నేతలు విమర్శించారు. ఈ నేపథ్యంలో ఈ అంశంపై ఢిల్లీ సీఎం అతిషి స్పందించారు. బుధవారం వార్తా పత్రికల్లో అచ్చయిన పబ్లిక్ నోటీస్‌లు తప్పుడువి. బీజేపీ నేతల ఒత్తిడి మేరకు ప్రభుత్వంలోని కొందరు అధికారులు ఆ నోటీస్‌లు ఇచ్చారు. ఇదంతా బీజేపీ కుట్ర. ఈ తప్పుడు నోటీస్ ఇచ్చిన అధికారులపై పాలనా యంత్రాంగం, పోలీసులు తగిన చర్యలు తీసుకుంటారు. మహిళా సమ్మాన్ యోజన, సంజీవని యోజన పథకాలు ఇప్పటికే ప్రజా బాహుళ్యంలోకి వెళ్లాయి. వాటిని కచ్చితంగా అమల్లోకి తీసుకొస్తాం' అని సీఎం అతిషి హామీ ఇచ్చారు.

# ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదు

హైదరాబాద్:ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.

954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్దాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయి అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయి ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలను ప్రపంచానికి చాటారని కేంద్ర మంత్రి బండి సంజయ్ అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన వాజ్‌పేయి శత జయంతి వేడుకల్లో ఆయన పాల్గొన్నారు.

# మిత్రపక్షాల మధ్యమరింత సమన్వయం



## నడ్డా నివాసంలో ఎన్టీఏ పక్షాల భేటీ

## అమిత్ షా, చంద్రబాబు తదితరుల హాజరు

**న్యూఢిల్లీ:** పార్లమెంట్ లోపల, బయటా మిత్రపక్షాల సమన్వయం మరింత పెంచుకోవడంపై ఎన్డీయే పక్షాలు దృష్టి సారించాయి. ఈ మేరకు దిల్లీలో భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా నివాసంలో ఎన్డీయే పక్షాల ముఖ్యనేతలు చర్చలు జరిపారు. ఈ సమావేశానికి కేంద్ర హోం మంత్రి అమిత్ షా, తెలుగుదేశం అధినేత, ఏపీ సీఎం చంద్రబాబు, జేడీఎస్ ముఖ్యనేత కుమారస్వామి, ఇతర నేతలు హాజరయ్యారు. అంబేద్కర్‌పై అమిత్ షా వ్యాఖ్యల నేపథ్యంలో పార్లమెంట్‌లో రేగిన దుమారం సహా పలు రాజకీయ అంశాలపై ఎన్డీయే నేతలు చర్చించినట్లు తెలిసింది. వాజ్‌పేయి శత జయంతి వేళ సుపరిపాలన అంశంపైనా నేతలు సమాలోచనలు జరిపారని సమాచారం. జమిలి ఎన్నికలకు సంబంధించిన బిల్లును ఇప్పటికే జేపీసీకి పంపినందున అక్కడ కూడా సమన్వయం ఆవశ్యకతపై చర్చించినట్లు తెలిసింది. మిత్రపక్షాల మధ్య సమన్వయాన్ని పెంపొందించుకోవడం సహా కేంద్ర ప్రభుత్వ పథకాలను లోక్‌సభ నియోజకవర్గాల్లో సమర్థంగా అమలు చేసే అంశాలపై చర్చించినట్లు సమావేశం అనంతరం తెదేపా ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు చెప్పారు. ఎన్డీయే భేటీ తర్వాత భాజపా జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర హోం మంత్రి అమిత్ షాతో సీఎం చంద్రబాబు ప్రత్యేకంగా భేటీ అయ్యారు. సుమారు 15 నిమిషాల పాటు ఈ సమావేశం జరిగింది. ఆ తర్వాత నడ్డా నివాసంలోనే కేంద్ర ఉక్కుశాఖ మంత్రి కుమారస్వామి.. సీఎం చంద్రబాబును కలిశారు. విశాఖ ఉక్కు పరిశ్రమను గట్టెక్కించడంపై చర్చించారు. అనంతరం రైల్వేశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్.. చంద్రబాబుతో భేటీ అయ్యారు. రైల్వే జోన్ సహా, రైల్వే ప్రాజెక్టుల అభివృద్ధి అంశాలు చర్చకు వచ్చినట్టు తెలిసింది. చంద్రబాబు, కేంద్రమంత్రి రామ్మోహన్‌నాయుడుతో పాటు పలువురు ఎన్డీయే మిత్రపక్షాలకు చెందిన ముఖ్య నేతలు హాజరయ్యారు. ఈ సమావేశానికి సంబంధించిన అజెండాను అధికారికంగా ప్రకటించనప్పటికీ.. సుపరిపాలన, తాజా రాజకీయ పరిణామాలపై చర్చించినట్లు సమాచారం. ఈ భేటీలో పాల్గొన్నవారిలో జేడీయూ నేత, కేంద్రమంత్రి రాజీవ్ రంజన్ సింగ్, అప్నాదళ్ (ఎస్) అధ్యక్షురాలు, కేంద్రమంత్రి అనుప్రియా పటేల్, జేడీఎస్ నేత, కేంద్రమంత్రి హెచ్‌డీ కుమారస్వామి, హిందుస్థానీ అవామ్ మోర్చా (ఎస్) నేత, కేంద్రమంత్రి జితన్ రామ్ మాంఝీ, ఆర్ఎల్ఎం అధ్యక్షుడు ఉపేంద్ర కుష్వాహా, భారత్ ధర్మ జనసేన పార్టీ అధ్యక్షుడు తుషార్ వెల్లప్పల్లి తదితరులు హాజరయ్యారు. మరోవైపు, దేశ వ్యాప్తంగా ఏకకాలంలో లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించేందుకు ఉద్దేశించిన రెండు బిల్లుల పరిశీలనకు పీపీ చౌధరి సారథ్యంలో ఏర్పాటైన జేపీసీ జనవరి 8న సమావేశమయ్యే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

# బీజేపీలో చేరిన విశాఖ డెయిరీ పాలక వర్గం

**పురంధేశ్వరి సమక్షంలో చేరిన ఛైర్మన్**

**అవినీతిరహిత పాలన అందిస్తున్న బిజెపి**

**మరో రెండు పర్యాయాలు అధికారం బిజెపిదే**

**ఎంపి పురంధేశ్వరి స్పష్టీకరణ**



**రాజమండ్రి:** విశాఖ డెయిరీ పాలక వర్గం బీజేపీలో చేరింది. రాజమండ్రిలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు పురంధేశ్వరి సమక్షంలో డెయిరీ ఛైర్మన్ ఆడారీ ఆనంద్‌తో పాటు డైరెక్టర్లు యలమంచిలి మున్సిపల్ ఛైర్‌పర్సన్ రమాకుమారి బీజేపీ కండువాలను కప్పుకున్నారు. రాజమండ్రి ఎంపీ పురంధేశ్వరి ఆడారి ఆనంద్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సాదరంగా పార్టీలోకి ఆహ్వానిస్తూ శుభాకాంక్షలు తెలియజేస్తున్నానన్నారు. వారి తండ్రితో మా నాన్నకు అవినాభావ సంబంధం ఉందన్నారు. పార్టీలోకి వచ్చిన తరువాత సిద్దాంతం, క్రమశిక్షణ అవలంబిస్తూ వారి ప్రాంతంలో పార్టీని బలోపేతం చెయ్యడానికి కృషి చేయాలని సూచించారు. ప్రధాని మోడీ అవినీతి రహిత పాలన అందిస్తున్నారని, అలాగే దృఢ నిర్ణయాలు తీసుకోవడంలో దిట్ట అంటూ పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లో కూడా బీజేపీని ప్రజలు ఆశీర్వదిస్తారని ధీమా వ్యక్తం చేశారు. 11వ ఆర్థిక శక్తి గా ఉన్న దేశాన్ని 5వ ఆర్థిక శక్తిగా ప్రధాని మోడీ తీర్చిదిద్దారన్నారు. అమిత్ షా అంబేద్కర్‌ను అవమానించారని కాంగ్రెస్ దుష్ప్రచారం చేస్తోందన్నారు. కాంగ్రెస్ నాయకులు అంబేద్కర్‌కు భారతరత్న ఎందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. ట్రైబల్ మహిళను రాష్ట్రపతి చేసిన బీజేపీ.. మహిళలను ఎంతగా గౌరవిస్తుందో ప్రజలు తెలుసుకోవాలన్నారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలకు బీజేపీ శ్రీకారం చుట్టిందన్నారు. స్వతహాగా బీజేపీలో ప్రజలు చేరుతున్నారని.. 25 లక్షల మంది ప్రజలు పార్టీలో చేరారన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏపీకి సహాయ సహకారాలు అందజేస్తున్నారన్నారు. చిటికెడు మట్టి కూడా గత ప్రభుత్వం విదల్చలేదని విమర్శించారు. రాష్ట్రానికి పన్ను రాయితీలు, అమరావతి నిర్మాణానికి నిధులు, పోలవరం నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందన్నారు. గడిచిన 5 ఏళ్లలో రాక్షస విధ్వంసకర పాలన చూశామన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్‌తో కచ్చితంగా ఏపీ అభివృద్ధి పదంలో దూసుకుపోతుందన్నారు. సుపరిపాలన అందించడం వల్లే బీజేపీని వరుసగా మూడుసార్లు ప్రజలు గెలిపించారని బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు, రాజమండ్రి ఎంపీ దగ్గుబాటి పురంధేశ్వరి పేర్కొన్నారు. బీజేపీని మరో రెండు మూడు సార్లు అధికారంలోకి తీసుకురావడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ బీజేపీకి స్ఫూర్తిదాయకమని ఆయన పేర్కొన్నారు. పెద్ద ఎత్తున ప్రజలు బీజేపీని సమర్థించడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. తూర్పుగోదావరి జిల్లా గోకవరం సభలో ఎంపీ పురంధేశ్వరి మాట్లాడారు. కండువా వేసుకోవడమే కాదు.. బాధ్యతలు కూడా తీసుకోవడానికి సిద్ధంగా ఉండాలన్నారు. బీజేపీ రాష్ట్రంలో బలమైన శక్తిగా రూపుదిద్దుకునే అవకాశం ఉందన్నారు. రాష్ట్ర ప్రజలకు ఆమె క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వాజ్‌పేయ్ జన్మదినోత్సవం రోజున చేరికలు రాష్ట్రంలో పార్టీ బలోపేతానికి నాంది అంటూ ఆమె వ్యాఖ్యానించారు. వాజ్‌పేయ్ జీవిత ప్రస్థానంలో దేశాభివృద్ధికి, పార్టీ ఎదుగుదలకు ప్రత్యేక స్థానం ఉందన్నారు. మహనీయుల ఆశయాలను, సిద్ధాంతాలను ఆచరణలో పెట్టిన రోజు వారికి అర్పించే నిజమైన నివాళులు అంటూ పేర్కొన్నారు. రాజకీయ ప్రజా జీవితంలోకి వచ్చే ప్రతి ఒక్కరూ వాజ్‌పేయ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. విద్యార్థుల్లో విద్యా ప్రమాణాలను పెంచే విధంగా సర్వ శిక్షా అభియాన్ ద్వారా ఉచిత విద్యను ప్రవేశపెట్టిన మహనీయుడు వాజ్‌పేయ్ అంటూ చెప్పుకొచ్చారు. రాష్ట్రంలో 25 లక్షల సభ్యత్వాలను బీజేపీ నమోదు చేయగలిగిందని వెల్లడించారు. ప్రతి వర్గంలోనూ బీజేపీ పట్ల సదుద్దేశం ఉందన్నారు. దేశంలో ఉన్న 1500 పార్టీల్లోనూ బీజేపీ భిన్నమైనదని.. అందుకనే టీ

అమ్ముకునే వ్యక్తి ప్రధాని కాగలిగారని .. సాధారణ ట్రైబల్ మహిళ రాష్ట్రపతి కాగలిగిందన్నారు.

వాజ్‌పేయ్ అడుగుజాడల్లోనే ప్రధాని మోడీ దేశాన్ని అభివృద్ధి పదంలో నడిపిస్తున్నారన్నారు. రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక శక్తిగా నిలబెట్టడానికి భారత ప్రధాని మోడీ కృషి చేస్తున్నారన్నారు. బీజేపీ నిమ్న కులాలకు, అట్టడుగు ప్రజలకు న్యాయం చేయడమే బీజేపీ అంతిమ లక్ష్యమని వెల్లడించారు. బాబాసాహెబ్ అంబేద్కర్‌ను అందరికంటే ఎక్కువ గౌరవించింది బీజేపీ మాత్రమేనన్నారు. అంబేద్కర్‌కు భారతరత్న ఇచ్చింది బీజేపీనేనని పేర్కొన్నారు. అంబేద్కర్ ఇంటిని సైతం పవిత్ర స్థలంగా మార్చిన పార్టీ బీజేపీనేనని అన్నారు. బీసీ కమిషన్‌కు చట్టబద్ధత కల్పించింది బీజేపీనే అని వెల్లడించారు. కులమతాలకు అతీతంగా బీజేపీ దేశాన్ని అభివృద్ధి చేసిందన్నారు. 33 శాతం మహిళా బిల్లును అమోదించేట్లు చేసిన ఘనత బీజేపీదేనని.. 65 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌కు మహిళలు గుర్తు రాలేదన్నారు. బెజవాడలో నిర్వహించనున్న హైందవ శంఖారావం విజయవంతం చేయాలని కోరారు.

వేగుచుక్క

# మహిళలను నమ్మించి మోసం చేసిన రేవంత్ రెడ్డి సర్కార్..

రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు.

రేవంత్ రెడ్డి సర్కార్ మహిళలను నమ్మించి మోసం చేసిందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కాంగ్రెస్ పాలనలో క్రిస్మస్ గిఫ్ట్, రంజాన్ తోఫా, బతుకమ్మ చీరల పంపిణీ ఎగిరిపోయాయని ఆమె ఎద్దేవా చేశారు. మెదక్ చర్చిని సందర్శించిన అనంతరం కవిత మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని ఎండగట్టారు.

మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామని సీఎం ప్రకటిస్తారని మహిళలకు ఆశించారు. కళ్యాణ లక్ష్మీతో పాటు తులం బంగారం ఇస్తామని ప్రకటన చేస్తారని ఊహించారు. కానీ ప్రభుత్వం ఎటువంటి ఆలోచన చేయడం లేదు. రాష్ట్రంలోని ఒక్కో ఆడబిడ్డకు ప్రభుత్వం రూ. 30 వేలు బాకీ పడింది. 18 ఏళ్లు నిండిన ఆడపిల్లలకు స్కూటీ



ఇవ్వలేదు. తక్షణమే స్కూటీల పంపిణీ కార్యక్రమాన్ని మొదలుపెట్టాలని కవిత డిమాండ్ చేశారు.రాష్ట్రంలో 40 శాతం నేరాలు పెరిగాయి. నేరాల పెరుగుదల.. ప్రభుత్వం మహిళల పట్ల చూపిస్తున్న నిర్లక్ష్యానికి నిదర్శనం. మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేసే సోయి ప్రభుత్వానికి లేదు. మహిళలు చూస్తూ ఊరుకోబోరు.. కచ్చితంగా ప్రశ్నిస్తారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతు బంధును ఎగ్గొట్టింది. తక్షణమే రైతు భరోసా పథకాన్ని అమలు చేయాలి. రైతు భరోసా కింద అర్హులను తగ్గించే ప్రయత్నం చేయవద్దు. కేంద్ర ప్రభుత్వపు నిబంధలను అమలు చేస్తే 30 శాతం రైతులకు కూడా రైతు భరోసా రాదని కవిత పేర్కొన్నారు.మొక్కజొన్నలు, కందులు, సోయాబీన్, పత్తి వంటి పంటలను మద్దతు ధరను పెంచుతామని ఇచ్చిన హామీ ఏమైంది..? ఏడాది కాలంగా ఏ ఒక్క పంటకు మద్దతు ధర ఇవ్వడం లేదు. చక్కెర ఫ్యాక్టరీలను ఎప్పుడు ఓపెన్ చేస్తారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా రేషన్ కార్డులు ఇవ్వలేదు. ఇంట్లో ఎంత మంది ఉంటే అంత మందికి రేషన్ బియ్యం పంపిణీ చేయాల్సిందే.

తక్షణమే రేషన్ కార్డులు మంజూరు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

తెలంగాణకు తలమానికం మెదక్ చర్చి. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్‌కు క్రైస్తవులకు పేగుబంధం ఉంది. తెలంగాణ కోసం ప్రార్థన చేయని చర్చి లేదు. మత సహనానికి నిదర్శనం మెదక్. మెదక్ జిల్లాను కేసీఆర్ ఎంతో అభివృద్ధి చేశారు. కేసీఆర్ గోదావరి జలాలతో సింగూరును నింపారు. మెదక్‌కు నీళ్లు వచ్చే కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను ప్రభుత్వం నిలిపివేడయం దారుణం. కేసీఆర్‌పై కోపాన్ని మెదక్ ప్రజలపై తీర్చుకుంటే ఏమొస్తుంది..? కాళేశ్వరం ప్యాకేజీ 19 పనులను కొనసాగించాలి అని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

యాదాద్రి భువనగిరి : కామారెడ్డి డిక్లరేషన్ మేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని మాజీ మంత్రి శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు. యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామిని శ్రీనివాస్ గౌడ్ కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. అనంతరం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు.

రైతు బంధు అమలుపై స్పష్టమైన హామీని నిలబెట్టుకోవాలి. యాదాద్రికి రాగానే రైతు బంధు హామీ గుర్తుకువస్తుంది. గ్రామాల వారిగా కలెక్టర్ నుంచి పూర్తి స్థాయి నివేదిక తీసుకురావాలి. జనాభా ప్రాతిపదికన బీసీ రిజర్వేషన్ అమలు చేయాలి. అప్పుడే ఎన్నికలకు వెళ్ళాలి. న్యాయ పరమైన చిక్కులకు ప్రభుత్వమే బాధ్యత వ్యవహరించాలి. రూపాయి ఖర్చు లేని హామీ రిజర్వేషన్ అమలు చేయాలి అని శ్రీనివాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

మహబూబ్‌నగర్ జిల్లాలోని మన్యంకొండ వద్ద రోప్ వే, సకల వసతులు కల్పించడంలో ప్రభుత్వం చొరవ చూపాలి. టెంపుల్ సిటీలో 200 ఎకరాలు గటంలోనే కేటాయించాం. టూరిజం డెవలప్‌మెంట్ అథారిటీ కింద రూ. 2 కోట్లు కేటాయించాం. సినీ పరిశ్రమ తరలిస్తే ఊరుకోం. సంధ్య థియేటర్‌లో జరిగిన ఘటనపై బాధితులకు న్యాయం చేయాలి. రేపు వచ్చేది మా ప్రభుత్వమే, అన్నివిధాలా ఆదుకుంటాం. రియల్ ఎస్టేట్ వ్యాపారం కేసీఆర్ హయాంలో పుంజుకుంది.. ఇప్పుడు కుదేలైంది అని శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.

## మెదక్‌లో సీఎం రేవంత్ రెడ్డి పర్యటన.. 40 నిమిషాల పాటు ప్రయాణికులకు నరకయాతన



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మెదక్ చర్చిని సందర్శించారు. అంతకు ముందు ఏడుపాయల ఆలయాన్ని సందర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెదక్ జిల్లాలో పర్యటించారు. క్రిస్మస్ వేడుకల నేపథ్యంలో మెదక్ చర్చిని సందర్శించారు. అంతకుముందు ఏడుపాయల ఆలయాన్ని సందర్శించి, మొక్కులు చెల్లించుకున్నారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

అయితే మెదక్‌కు వచ్చే దారులన్నీ పోలీసులు మూసివేసి అత్యుత్సాహం ప్రదర్శించారు. దీంతో 40 నిమిషాల పాటు ప్రయాణికులు, వాహనదారులు నరకయాతన అనుభవించారు. ఎక్కడి వాహనాలు అక్కడే ఆగిపోవడంతో పోలీసుల తీరుపై ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ట్రాఫిక్‌ను ఎందుకు ఆపారంటూ కొందరు ప్రయాణికులు, వాహనదారులు పోలీసులను ప్రశ్నించగా.. ముఖ్యమంత్రి వచ్చాడు.. మాకు పై నుండి ఆదేశాలు ఉన్నాయి. మీ వాహనాలకు అనుమతి లేదంటూ పోలీసులు నిలిపివేశారు. ముఖ్యమంత్రి కాన్వాయ్ పోయే వరకు మేము వాహనాలను, నార్మల్ ప్రజలను అనుమతి ఇవ్వం అంటూ పోలీసులు తేల్చిచెప్పారు. పోలీసుల చర్యలతో ప్రయాణికులు తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఇదీ కాంగ్రెస్ పాలన అంటూ పెదవి విరిచారు.

ఇక మెదక్ చర్చి వద్ద కూడా పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వచ్చాడని చర్చి గేట్లు మూసివేశారు. దీంతో గేట్ల బయట వేలాది మంది క్రిస్టియన్లు గంటల తరబడి నిలబడిపోయారు. ఓ మహిళ పోలీసులపై తీవ్ర ఆగ్రహం వెలిబుచ్చింది. పదేండ్ల కేసీఆర్ పాలనలో ఇలాంటి ఘటనలు చోటు చేసుకోలేదని, సీఎం రేవంత్ రెడ్డి వల్ల సాధారణ ప్రజలకు తీవ్ర ఆటంకం ఏర్పడుతుందని ఆమె మండిపడ్డారు.

## ముఖ్యమంత్రి గారూ.. వారి ఆవేదనను అర్థం చేసుకోండి



ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీస్ స్టేషన్ తరలించి, నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు.

ఎన్నికల సమయంలో తమకు ఇచ్చిన హామీని సీఎం రేవంత్ రెడ్డి నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ మెదక్ పట్టణంలో శాంతియుతంగా నిరసన తెలియజేస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగులను పోలీస్ స్టేషన్ తరలించి, నిర్బంధించడాన్ని బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. సమగ్ర శిక్ష ఉద్యోగుల టెంట్ల ముందు నుంచే వెళ్తున్న ముఖ్యమంత్రి గారూ టెంట్లు పీకేయడం కాదు, వారి సమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేశారు. 15రోజులుగా ఆందోళన చేస్తున్న వారి ఆవేదన అర్థం చేసుకోవాలని సూచించారు.

అధికారంలోకి వచ్చిన వెంటనే చాయ్ తాగినంతసేపట్లో సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమస్యలు తీరుస్తామని రేవంత్ రెడ్డి చెప్పిన మాటను హరీశ్‌రావు గుర్తుచేశారు. వారి ఉద్యోగాలను రెగ్యులరైజ్ చేస్తామని హామీ ఇచ్చి, ఏడాది గడిచినా ఉలుకు లేదు, పలుకు లేదని విమర్శించారు. అన్ని వర్గాలను మోసం చేస్తున్న విధంగానే సమగ్ర శిక్ష ఉద్యోగులను కూడా కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందని మండిపడ్డారు. ఇప్పుడు రోడ్డెక్కి నిలదీస్తే అక్రమ నిర్బంధాలకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇది హేయమైన చర్య అని విమర్శించారు.

నిర్బంధించిన సమగ్ర శిక్ష ఉద్యోగులను తక్షణమే విడుదల చేయాలని హరీశ్‌రావు డిమాండ్ చేశారు. ఎన్నికల సమయంలో చెప్పినట్లుగా రెగ్యులరైజేషన్ సహా ఇతర హామీలను నిలబెట్టుకోవాలన్నారు.

## అందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలి..




బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మనందరికీ సమానమైన హక్కుల్ని కల్పించారని హరీశ్‌రావు తెలిపారు. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విభజించి పాలించాలని చూస్తున్నారని.. మనమందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. సిద్దిపేటలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఏసు క్రీస్తు జన్మించిన డిసెంబర్ మాసం వచ్చిందంటే క్రైస్తవులందరికీ సంతోషంగా ఉంటుందని అన్నారు. ఈ క్రిస్మస్ మనందరికీ శాంతిని, సౌభ్రాతృత్వాన్ని, సహనాన్ని, క్షమాగుణాన్ని నేర్పుతుందని పేర్కొన్నారు.

ఎదుటివారి పట్ల జాలి, దయ, క్షమాగుణం కలిగి ఉండాలని ఏసుక్రీస్తు ప్రబోధించారని హరీశ్‌రావు అన్నారు. తోటివారిని ప్రేమించండి.. తోటి వారికి ఉపకారం చేయండి.. పది మందికి సహాయం చేసినపుడే నీ జన్మ ధన్యమవుతుందని ప్రభువు చెప్పారని తెలిపారు. తనను శిలువ వేసిన వారిని, తనను నానా మాటలు అన్నవారిని కూడా క్షమించండి అన్న గొప్ప దయామయుడు ఏసు క్రీస్తు అని కొనియాడారు. అందుకే ఏసుక్రీస్తు గొప్పతనాన్ని ప్రపంచమంతా గుర్తించిందని అన్నారు.

దేశంలో క్రిస్మస్ పండుగను రాష్ట్ర పండుగగా జరిపిన ఒకే ఒక ముఖ్యమంత్రి కేసీఆర్ అని హరీశ్‌రావు కొనియాడారు. క్రిస్మస్ తెల్లవారి బాక్సింగ్ డే రోజు కూడా కేసీఆర్ సెలవుగా ప్రకటించారని గుర్తుచేశారు. బతుకమ్మ పండుగకు హిందువులు, రంజాన్ పండుగకు ముస్లింలు, క్రిస్మస్ పండుగకు క్రైస్తవులు కొత్త బట్టలతో ఉండాలని కేసీఆర్ పదేళ్లపాటు తోఫాను అందించారని తెలిపారు. కానీ, దురదృష్టవశాత్తు ఇప్పుడున్న ప్రభుత్వం ఆ తోఫాలను కొనసాగించకుండా ఆపేసిందని ఆవేదన వ్యక్తం చేశారు.

క్రిస్మస్ పండుగ సందర్భంగా మీ అందరి జీవితాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరియాలని, మీ కోరికలు, కలలన్నీ నిజం కావాలని ఆకాంక్షిస్తున్నానని హరీశ్‌రావు అన్నారు. మీ భవిష్యత్తు బంగారుమయం కావాలని, ఉజ్వలంగా ఉండాలని ఆ ఏసు ప్రభువును మనసారా ప్రార్థిస్తున్నానని తెలిపారు. ఏసు ప్రభువు చెప్పిన విషయాలన్నింటినీ మనం జీవితంలో ఆచరించాలన్నారు. అప్పుడే అపుడే ఏసు ప్రభువు పట్ల మనం నిజమైన భక్తి చూపిన వారమవుతామని పేర్కొన్నారు.

పగ, ప్రతీకారాలతో సమాజం దెబ్బతినే ప్రమాదం ఉన్నదని హరీశ్‌రావు అన్నారు. ఇవాళ కులాల మధ్య చిచ్చు రేగుతున్నదని.. మతాల మధ్య కలహాలు పెరుగుతున్నయని.. దేశాల మధ్య యుద్ధాలు జరుగుతున్నాయని తెలిపారు. కులమేదైనా, మతమేదైనా, దేశమేదైనా అందరూ సమానమే అని భగవద్గీతలోనైనా, ఖురాన్ లో అయినా, బైబిల్ లో అయినా అదే చెప్పారని అన్నారు. బాబాసాహెబ్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో మనందరికీ సమానమైన హక్కుల్ని కల్పించారని తెలిపారు. కొన్ని శక్తులు, కొందరు వ్యక్తులు మతాల మధ్య చిచ్చుపెట్టి మనల్ని విభజించి పాలించాలని చూస్తున్నారని.. మనమందరం ఒక్కటై ఆ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. మనందరి అభివృద్ధిలోనే రాష్ట్ర అభివృద్ధి, దేశ అభివృద్ధి ఉన్నదని గుర్తుంచుకొని నడవాలన్నారు.



## జైల్లో పెట్టి పైశాచిక ఆనందం పొందాడు..

సీఎం రేవంత్ రెడ్డి పాలనంతా డైవర్షన్ పాలిటిక్స్ అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు.

సీఎం రేవంత్ రెడ్డి పాలనంతా డైవర్షన్ పాలిటిక్స్ అని వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. లగచర్ల దాడి ఘటనలో తనపై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపించారని మండిపడ్డారు. 37 రోజులు జైల్లో పెట్టి రేవంత్ రెడ్డి పైశాచిక ఆనందం పొందారని అన్నారు.

లగచర్ల ఘటనలో కేటీఆర్‌ను కూడా ఇరికించే ప్రయత్నం చేశారని పట్నం నరేందర్ రెడ్డి మండిపడ్డారు. ఓట్లు వేసి గెలిపించిన రైతులకు బేడీలు వేసిన ఘనత రేవంత్ రెడ్డిదే అని ధ్వజమెత్తారు. ప్రశ్నించే గొంతుకలపై అక్రమ కేసులు పెడుతున్నారని విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలపై దృష్టిపెట్టాలని రేవంత్ రెడ్డికి సూచించారు.

రైతుబంధుపై పెద్ద పెద్ద మాటలు చెప్పి మాట తప్పారని రేవంత్ రెడ్డిని పట్నం నరేందర్ రెడ్డి విమర్శించారు. అల్లు అర్జున్ అంశంపై గంటసేపు అసెంబ్లీలో రేవంత్ రెడ్డి మాట్లాడారని పేర్కొన్నారు. కానీ రైతుల సమస్యలపై మాట్లాడమంటే సభను పక్కదోవ పట్టించే ప్రయత్నం చేశారని మండిపడ్డారు.



## అన్నిమతాలకు ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే



యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు.

యేసుక్రీస్తు బోధనలు అందరికీ ఆదర్శనీయమని.. అందరి ప్రార్థనలు ఫలించి ప్రశాంతంగా జీవించాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని సూర్యాపేట జిల్లా కేంద్రంలోని నిర్మల మాతా చర్చ్, సిల్వి సిలోయం చర్చ్, గ్రేస్ చర్చ్, మన్నా చర్చ్, సెయింట్ బాప్టిస్ట్ చర్చిలలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకలకు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

ఈ సందర్భంగా జగదీశ్ రెడ్డి మాట్లాడుతూ.. అన్ని మతాల ప్రధాన పండగలను అధికారికంగా నిర్వహిస్తూ వాటి ప్రాధాన్యత పెంచిన ఘనత కేసీఆర్‌దే అని స్పష్టం చేశారు. గత పదేండ్లుగా ఆయా మతాల ప్రధాన పండుగలను అధికారికంగా నిర్వహించుకుంటూ మరింత ఐక్యతను పెంచుకున్నామన్నారు. క్రిస్మస్, రంజాన్, దసరా పండుగలకు ప్రత్యేక విందులు, దుస్తులు, సామాగ్రిని పంచుతూ గంగా, జమున, తహజీబ్‌లకు నిలయంగా తెలంగాణ సమాజాన్ని తయారు చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. అన్ని మతాల ఆశీర్వాదాలు ప్రజలందరిపై ఉండి తెలంగాణ సమాజం మరింత అభివృద్ధి పథంలో నడవాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు.

ఈ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమల్ల అన్నపూర్ణ, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి వై వెంకటేశ్వర్లు, జిల్లా గ్రంథాలయ సంస్థ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, జడ్పీ మాజీ వైస్ చైర్మన్ గోపగాని వెంకట్ నారాయణ గౌడ్, నాయకులు నంద్యాల దయాకర్ రెడ్డి, ఉప్పల ఆనంద్, మారుపెద్ది శ్రీనివాస్ గౌడ్, నెమ్మది బిక్షం, జీడీ భిక్షం, తూడి నరసింహారావు, పూర్ణ శశికాంత్, తాహెర్ పాషా, బత్తుల జానీ, గండూరి కృపాకర్‌లతో పాటు ఆయా చర్చిల పాస్టర్లు, ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మైనార్టీ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని తెలియజేయాలి..



పిలుపు ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు

ప్రజాస్వామ్యంపై మాట్లాడే హక్కు కాంగ్రెస్‌కు లేదని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి విమర్శించారు. అంబేద్కర్ బతికినన్ని రోజులు ఆయన్ను కాంగ్రెస్ అవమానించిందని అన్నారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో వాజ్‌పేయి శతజయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల్లో పోటీ చేసిన అంబేద్కర్‌ను కాంగ్రెస్ ఓడించిందని తెలిపారు. మంత్రిగా ఉన్న అంబేద్కర్‌తో నెహ్రూ రాజీనామా చేయించారని పేర్కొన్నారు.

1954 నుంచి 88 వరకు నెహ్రూ, ఇందిరాగాంధీ సహా 21 మందికి కాంగ్రెస్ భారతరత్న ఇచ్చిందని.. కానీ అంబేద్కర్‌ను ఎందుకు విస్మరించిందో సమాధానం చెప్పాలని కిషన్ రెడ్డి డిమాండ్ చేశారు. పార్లమెంటు సెంట్రల్ హాల్‌లో అంబేద్కర్ ఫొటో కూడా ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ అని కిషన్ రెడ్డి తెలిపారు. అబద్ధాలతో ముందుకు వెళ్తున్న పార్టీ కాంగ్రెస్ అని విమర్శించారు. దేశ ప్రజల స్ఫూర్తి ప్రదాత వాజ్‌పేయీ అని.. భారత దేశ వైభవాన్ని, నైతిక విలువలకు ప్రపంచానికి చాటి చెప్పారని అన్నారు. ఆయన ఎప్పుడూ పదవులకు ఆశపడకుండా నిస్వార్థంగా పనిచేశారని చెప్పారు. ఒక్క ఓటుతో అధికారం కోల్పోయినా ప్రజా తీర్పు కోరి మళ్లీ అధికారంలోకి వచ్చారని గుర్తుచేశారు. మోదీ ప్రభుత్వం వాజ్‌పేయీ ఆశయాలను తూచా తప్పకుండా అమలు చేస్తుందని చెప్పారు. కుటుంబ రాజకీయాలకు కాంగ్రెస్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. ఇంటింటికీ వెళ్లి కాంగ్రెస్ నిజస్వరూపాన్ని ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలకు కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు.

## భువనగిరి వద్ద ఘోర ప్రమాదం.. ఇద్దరు దుర్మరణం




యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి – బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది.యాదాద్రి భువనగిరి జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. భువనగిరి బొమ్మపల్లి చౌరస్తాలో ఓ ఇన్నోవా కారు అదుపుతప్పి పల్టీలు కొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు అక్కడికక్కడే దుర్మరణం చెందగా, మరో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు.

రోడ్డు ప్రమాద ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. గాయపడ్డ వారిని చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి తరలించినట్లు తెలుస్తోంది. ఈ ఆరుగురు యాదగిరిగుట్ట దర్శనం అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వస్తుండగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు నిర్ధారించారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. మృతుల వివరాలు తెలియాల్సి ఉంది. ప్రమాదానికి గురైన ఇన్నోవా నంబర్.. ఏపీ 09 బీఎన్ 5568.





జానీ మాస్టర్ ఇటీవలే జైలు నుంచి రిలీజ్ అయి మళ్లీ తన వర్క్‌లో బిజీ అయ్యారు. తన అసిస్టెంట్ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో దాదాపు 37 రోజులు జైలులో రిమాండ్‌లో ఉన్నారు జానీ. అయితే ఇటీవలే గేమ్ ఛేంజర్ సినిమాలో 'డోప్' సాంగ్ చేసి మళ్లీ లైన్‌లో పడ్డారు. తాజాగా ఈ సాంగ్ సహా రామ్ చరణ్ గురించి ఇంట్రెస్టింగ్ కామెంట్స్ చేశారు జానీ. జైలు నుంచి వచ్చినప్పుడు రామ్ చరణ్ ఏం చెప్పారో కూడా వివరించారు.

టాలీవుడ్ టూ బాలీవుడ్ ఎంతోమంది స్టార్ హీరోల సినిమాల్లో సాంగ్స్‌కి కొరియోగ్రఫీ చేశారు జానీ మాస్టర్. అయితే కెరీర్ పీక్ స్టేజ్‌లో ఉన్నప్పుడు తన అసిస్టెంట్ చేసిన లైంగిక వేధింపుల ఆరోపణల కేసులో జైలుకు వెళ్లారు. ఇటీవల బెయిల్‌పై రిలీజ్ అయిన జానీ తిరిగి తన కెరీర్‌పై ఫోకస్ పెట్టారు. ఇప్పటికే తన కొరియోగ్రఫీలో వచ్చిన హిందీ సినిమా 'బేబీ జాన్'లో 'నైన్ మాటక్క' సాంగ్ పెద్ద హిట్ అయింది. సోషల్ మీడియాలో ఎక్కడ చూసినా ఈ సాంగ్‌యే కనిపిస్తుంది.

## జైలు నుంచి రాగానే...

అలానే గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ గేమ్ ఛేంజర్ సినిమాలో 'డోప్' సాంగ్ కూడా కొరియోగ్రఫీ చేశారు జానీ. ఇది కూడా తాజాగా రిలీజై ట్రెండ్ అవుతోంది. ఈ సందర్భంగా రామ్ చరణ్ గురించి గొప్పగా మాట్లాడారు జానీ మాస్టర్. ఈ కేసులో బెయిల్‌పై విడుదలై బయటికి వచ్చినప్పుడు చరణ్ తనకి ధైర్యాన్ని ఇచ్చినట్లు చెప్పారు.

"నేను బయటికి రాగానే ఫస్ట్ రామ్ చరణ్ కాల్ చేశారు. నేను నీతో ఉన్నాను.. ఏం కంగారు పడకు.. అన్నారు. అసలు వేరే విషయాల గురించి ఏం మాట్లాడలేదు. స్ట్రాంగ్‌గా, ఆరోగ్యంగా ఉండు.. వర్క్ మీద కాన్సన్ట్రేట్ చెయ్.. హ్యాపీగా రిహార్సల్స్‌కి వెళ్లు.. ప్రాక్టీస్ చెయ్.. సాంగ్స్ విషయంలో ఎలాంటి ప్యాషన్‌తో ఉంటావో అదే కంటిన్యూ చెయ్.. ముందు హెల్త్ మీద కాన్సన్ట్రేట్ చెయ్.. అని చెప్పారు. అలానే బుచ్చిబాబు గారి సినిమాలో సాంగ్స్ గురించి చెప్పారు.. నెక్స్ట్ ఇవి చేద్దుగాని అని చెప్పారు.. నాకు చాలా హ్యాపీగా అనిపించింది.." అంటూ జానీ మాస్టర్ చెప్పారు. అంటే రామ్ చరణ్ చేస్తున్న వరుస సినిమాలకి జానీ మాస్టర్ వర్క్ చేస్తున్నారు. ఇప్పటివరకూ రామ్ చరణ్‌తో పలు సినిమాలకి జానీ వర్క్ చేశారు. రచ్చ, నాయక్, ఎవడు, రంగస్థలం, గోవిందుడు అందరివాడేలా, బ్రూస్‌లీ ఇలా రామ్ చరణ్ వరుస సినిమాలకి ఎన్నో హిట్ సాంగ్స్ చేశారు జానీ. ముఖ్యంగా నాయక్‌లో "లైలా ఓ లైలా" పాటకి జానీ మాస్టర్ చేసిన కంపోజిషన్ చాలా మంచి పేరు తెచ్చింది. రామ్ చరణ్ కెరీర్‌లోనే బెస్ట్ డ్యాన్స్ నెంబర్‌గా అది నిలిచింది. అలనే రంగస్థలంలో జిగేలు రాణి పాట కూడా జానీ మాస్టర్‌యే చేశారు. ఇలా భవిష్యత్తులో బుచ్చిబాబు-రామ్ చరణ్ కాంబోలో రానున్న సినిమాలో కూడా జానీ మాస్టర్ ఒకటి, రెండు పాటలు చేయబోతున్నారు. మరోవైపు ఈ కేసులో పైకి ఇండస్ట్రీ జానీ మాస్టర్‌కి సపోర్ట్ ఇవ్వకపోయినా తనకి దగ్గరైన వాళ్లు మాత్రం మద్దతు ఇస్తున్నారు.



## రికార్డ్‌లు బ్రేక్ కావడానికే..

అల్లు అర్జున్, సుకుమార్‌ల పుష్ప 2 నార్త్ ఇండియాలో వసూళ్లతో సరికొత్త రికార్డులను నమోదు చేస్తూ దూసుకుపోతుంది. బాలీవుడ్ స్టార్ హీరోల సినిమాల రికార్డ్‌లను ఇప్పటికే బ్రేక్ చేసి నార్త్‌లో నెం.1గా నిలిచింది. బాలీవుడ్ సినీ ప్రముఖుల నుంచి ప్రశంసలు అందుకున్న పుష్ప 2 పై తాజాగా యశ్ రాజ్ ఫిల్మ్స్ నిర్మాతలు ప్రశంసలు కురిపించారు. రికార్డులను బ్రేక్ చేసి కొత్త రికార్డ్‌లను క్రియేట్ చేసినందుకు పుష్ప 2 టీంకి అభినందనలు అని అధికారిక ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు.

తెలుగు రాష్ట్రాల్లో పుష్ప 2 రన్ దాదాపుగా పూర్తి అయినట్లే అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది. నార్త్ ఇండియాలో మాత్రం ఇంకా కొన్ని ఏరియాల నుంచి మంచి వసూళ్లు నమోదు అవుతున్నాయి. దంగల్, బాహుబలి 2 సినిమాల తర్వాత స్థానంలో పుష్ప 2 నిలిచింది. ఇండియన్ బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పుష్ప 2 చుట్టూ తెలుగు రాష్ట్రాల్లో వివాదం అలుముకుంది. ఇంతటి భారీ విజయాన్ని యూనిట్ సభ్యులు ఫ్రీగా సెలబ్రేట్ చేసుకునే పరిస్థితి తెలుగు రాష్ట్రాల్లో లేదు. ప్రీమియర్ షో సందర్భంగా జరిగిన సంధ్య థియేటర్ సంఘటన పెద్ద వివాదంగా మారింది. సినిమా ఇండస్ట్రీ మొత్తం మీద ఆ ప్రభావం పడే అవకాశాలు ఉన్నాయని అంతా భావిస్తున్నారు.

ఒకవైపు తెలుగు రాష్ట్రాల్లో పుష్ప 2 సినిమా కలెక్షన్స్‌తో కంటే వివాదల కారణంగా ఎక్కువ వార్తల్లో నిలుస్తుంటే నార్త్ ఇండియాలో మాత్రం పుష్ప 2 సినిమా భారీ వసూళ్లు రాబడుతూ దూసుకుపోతుంది. పుష్ప 2 సినిమా బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా ఇప్పటికే హిందీ బెల్ట్‌లో నెం.1గా నిలిచింది. పుష్ప 2 సినిమా కలెక్షన్స్ చూసి బాలీవుడ్ స్టార్ ఫిల్మ్ మేకర్స్ సైతం ముక్కున వేలేసుకుంటున్నారు. అల్లు అర్జున్‌కి హిందీలో విపరీతమైన ఫ్యాన్ ఫాలోయింగ్ పెరిగింది. ఆ ఫాలోయింగ్‌ను క్యాష్ చేసుకునేందుకు కొందరు నిర్మాతలు ఇప్పటి నుంచే ప్రయత్నాలు మొదలు పెట్టారు. అందులో భాగంగా పుష్ప 2 గురించి పాజిటివ్‌గా మాట్లాడటం ద్వారా అల్లు అర్జున్ దృష్టిలో పడాలని భావిస్తున్నట్లు తెలుస్తోంది.

ఇప్పటికే పలువురు బాలీవుడ్ ప్రముఖ నిర్మాతలు, నటీ నటులు పుష్ప 2 పై ప్రశంసలు కురిపించారు. ఇప్పుడు బాలీవుడ్‌కి చెందిన ప్రముఖ నిర్మాణ సంస్థ యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్ అధికారిక ఎక్స్ ఖాతాలో పుష్ప 2 పై ప్రశంసలు కురిపిస్తూ ట్వీట్ చేశారు. రికార్డ్‌లు బ్రేక్ కావడానికే ఉన్నాయి. కొత్త రికార్డులు నమోదు కావడం ఇండస్ట్రీని మరింత ముందుకు తీసుకు వెళ్తాయి. చరిత్ర పుస్తకాలను తిరిగి రాసినందుకు గాను పుష్ప 2 టీం మొత్తానికి ప్రత్యేక అభినందనలు. ఫైర్ కాదు, వైల్డ్ ఫైర్ అంటూ ట్వీట్ చేశారు. యశ్ రాజ్ ఫిల్మ్స్ వంటి దిగ్గజ నిర్మాణ సంస్థ వారు పుష్ప 2 గురించి ట్వీట్ చేయడం కచ్చితంగా చాలా పెద్ద విషయం.

యశ్ రాజ్ ఫిల్మ్స్ బ్యానర్‌లో ప్రస్తుతం ఎన్టీఆర్ వార్ 2 సినిమాలో నటిస్తున్న విషయం తెల్సిందే. హృతిక్ రోషన్ హీరోగా నటిస్తున్న వార్ 2 లో ఎన్టీఆర్ నెగటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతున్నారు. వార్ 2 తర్వాత ఎన్టీఆర్ సోలో హీరోగా ఒక సినిమాను చేసేందుకు యశ్ రాజ్ ఫిల్మ్స్ వారు ప్లాన్ చేస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఎన్టీఆర్ తో సినిమా మాదిరిగానే అల్లు అర్జున్‌తోనూ యశ్ రాజ్ ఫిల్మ్స్ వారు సినిమాను ప్లాన్ చేస్తున్నారేమో అందుకే పుష్ప 2 సినిమాపై స్పందించి ఉంటారు అనే చర్చ సైతం జరుగుతోంది. ఏది ఏమైనా తెలుగు సినిమా గురించి యశ్‌రాజ్ ఫిల్మ్స్ వంటి బ్యానర్ ఎక్స్ ఖాతాలో ట్వీట్ రావడం గర్వకారణం అనే అభిప్రాయం వ్యక్తం అవుతోంది.



## సినిమాలు వదిలేస్తా..

000పుష్ప 2 సినిమాతో ఇండియన్ బాక్సాఫీస్ దగ్గర ఎన్నో రికార్డులు క్రియేట్ చేశారు డైరెక్టర్ సుకుమార్. ఆర్ఆర్ఆర్, కేజీఎఫ్ 2 వసూళ్ల రికార్డును బ్రేక్ చేసి హయ్యెస్ట్ గ్రాసర్‌గా నిలిచేందుకు పుష్ప 2 పరుగులు పెడుతుంది. ఇలాంటి వేళ సుకుమార్ ఇచ్చిన ఓ స్టేట్‌మెంట్ చూసి ఫ్యాన్స్ అవాక్కవుతున్నారు. ఇటీవల అమెరికా డల్లాస్‌లో జరిగిన గేమ్ ఛేంజర్ ఈవెంట్‌కి సుకుమార్ హాజరైన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా యాంకర్ సుమ అడిగిన ఓ ప్రశ్నకి అవాక్కయ్యే ఆన్సర్ ఇచ్చారు సుక్కు.

కెరీర్‌లో ఇప్పటివరకూ చేసింది 9 సినిమాలే అయినా చిత్రసీమపై తనదైన మార్క్ వేశారు డైరెక్టర్ సుకుమార్. ది జీనియస్, లెక్కల మాస్టార్ అంటూ ఫ్యాన్స్ ముద్దుగా పిలుచుకునే సుకుమార్ ఇటీవల పుష్ప 2తో బాక్సాఫీస్‌ని షేకాడించారు. సౌత్ టూ నార్త్ పుష్ప 2 దెబ్బకి వసూళ్లతో పాటు రికార్డులు కూడా దాసోహం అంటున్నాయి. ప్రస్తుతం ది మోస్ట్ వాంటెడ్ డైరెక్టర్లలో టాప్-3లో ఉన్నారు సుకుమార్. అలాంటి సుక్కు సినిమాలు మానేస్తానని చెబితే ఎలా ఉంటుంది? షాకయ్యారా.. అవును ఈ మాట సుకుమార్ నోటి నుంచి వచ్చిందే. ఆ సంగతేంటో చూద్దాం.

రామ్ చరణ్-శంకర్ కాంబోలో రూపొందిన గేమ్ ఛేంజర్ సినిమా జనవరి 10న రిలీజ్ కాబోతున్న సంగతి తెలిసిందే. దీంతో ఇటీవలే అమెరికాలోని డల్లాస్‌లో ఓ భారీ ఈవెంట్ నిర్వహించింది మూవీ టీమ్. దీనికి హీరో రామ్ చరణ్, డైరెక్టర్ శంకర్, నిర్మాత దిల్ రాజుతో పాటు పలువురు హాజరయ్యారు. ఇక ఈ ఈవెంట్‌కి డైరెక్టర్ సుకుమార్ గెస్టుగా వచ్చారు. ఈ సందర్భంగా సుకుమార్‌ని యాంకర్ సుమ ఓ ఇంట్రెస్టింగ్ కొశ్చన్ అడిగింది.

సుకుమార్ గారూ మీరు 'డోప్' అని సడెన్‌గా ఈరోజుతో ఏదైనా ఒకటి వదిలేయాలనుకుంటే ఏం వదిలేస్తారు అంటూ యాంకర్ సుమ అడిగింది. దీనికి ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా 'సినిమా' అంటూ సమాధానమిచ్చారు సుకుమార్. ఈ మాటకి పక్కనే ఉన్న రామ్ చరణ్, శంకర్ సహా ఆడియన్స్ అంతా అవాక్కయ్యారు. వెంటనే రామ్ చరణ్ మైక్ తీసుకొని 10 ఏళ్లుగా ఇలానే భయపెట్టిస్తున్నారండి.. అలా ఏం జరగదు అంటూ అన్నారు. దీనికి సుకుమార్ నవ్వి ఊరుకున్నారు.

అయితే సుకుమార్ ఇలా ఎందుకు ఆన్సర్ ఇచ్చారా అని నెటిజన్లు తెగ చర్చించుకుంటున్నారు. కొంతమంది అయితే తన బెస్ట్ ఫ్రెండ్ అయిన అల్లు అర్జున్ ప్రస్తుతం అరెస్ట్, బెయిల్ అంటూ ఇబ్బందుల్లో ఉండటాన్ని సుకుమార్ చూడలేకపోతున్నారని కామెంట్లు పెడుతున్నారు. ఈ సమయంలో బన్నీతో ఉండాలని సుకుమార్ అనుకుంటే గేమ్ ఛేంజర్ టీమ్ బలవంతంగా ఆయన్ని డల్లాస్ తీసుకెళ్లిందంటూ ఏవేవో మాట్లాడుతున్నారు.

మరోవైపు ఇదే ఈవెంట్‌లో రామ్ చరణ్‌పై సుకుమార్ ప్రశంసలు కురిపించారు. రంగస్థలంలో నటనకి చరణ్‌కి జాతీయ అవార్డు వస్తుందని అనుకున్నాను కానీ ఆ లోటు గేమ్ ఛేంజర్‌తో తీరుతుందనే నమ్మకం నాకుంది.. క్లైమాక్స్‌లో రామ్ చరణ్ నటన అద్భుతంగా ఉంటుందని సుకుమార్ అన్నారు. ఈ సినిమాతో చరణ్‌కి నేషనల్ అవార్డు వస్తుందని కాన్ఫిడెంట్‌గా చెప్పారు.

## నేనే అల్లు అర్జున్‌ని అయితే...

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపైనా హాట్ కామెంట్ చేశారు కేఏ పాల్.రేవంత్ రెడ్డే స్వయంగా చెప్పారు. నేను అబద్ధాలే మాట్లాడతా.. ప్రజలు అబద్ధాలే నమ్ముతారని. ఆయన తాజాగా అసెంబ్లీలో ఏం మాట్లాడారో. . మీరూ విన్నారు. నేనూ విన్నాను. అందులో కొన్ని సత్యాలు ఉండొచ్చు. కొన్ని అసత్యాలు ఉండొచ్చు. కానీ ఆ తరువాత అల్లు అర్జున్ ఎలా మాట్లాడారూ.. మీడియా ముందు యాక్టింగ్ చేశారు. అదే నేనే అల్లు అర్జున్ అయితే.. చనిపోయిన రేవతి అనే అమ్మాయికి లక్ష కోట్లు ఇచ్చినా నేను తిరిగి తీసుకుని రాలేను. నన్ను క్షమించండి.. దయచేసి రేవతి భర్త, రేవతి బంధువులు నన్ను క్షమించండి అని మొట్ట మొదట మాట్లాడాలి.



నేనే అల్లు అర్జున్‌ని అయితే.. ఆ సినిమాకి నాకు రూ.300 కోట్లు రెమ్యూనరేషన్ ఇచ్చారు కాబట్టి రేవతి కుటుంబానికి, హాస్పిటల్‌లో ఉన్న ఆమె కొడుక్కి ఆ మూడొందల కోట్లు ఇచ్చేస్తున్నా అనేవాడ్ని. 20 సినిమాలు చేశాను.. ఇంకో ఇరవై చేసి సంపాదించుకుంటాను. ఇప్పటివరకూ సంపాదించిన డబ్బు అంతా పేదలకు పంచేస్తాను. గ్రామాలను అభివృద్ధి చేస్తాను అని అనాలి. కానీ అల్లు అర్జున్ అలా మాట్లాడలేదు. నేను వచ్చిందే ఎంటర్‌టైన్మెంట్‌కి నేను చేసిందే మీకొరకు అని అంటాడేంటి? అతనికి వేల కోట్లు ఉన్నాయి. మైహోమ్స్‌లో నీకు భాగస్వామ్యం ఉంది కదా. మైహోమ్స్ అధినేతకి లక్షల కోట్లు ఉంటే.. అల్లు అర్జున్‌కి వేల కోట్లు ఉన్నాయి. రూ.25 లక్షలు ఇస్తానని చెప్పి.. రూ.10 లక్షలు ఇవ్వడం ఏంటి? కేఏ పాల్ అనే నేను.. ఐదు లక్షల కోట్లు డొనేట్ చేశాను.. ప్రపంచ వ్యాప్తంగా. లక్షలాది గృహాలను నిర్మించా నా సొంతడబ్బుతో. నేను ఇంత చేస్తుంటే అల్లు అర్జున్ ఎందుకు చేయడు. ఈ సినిమా వాళ్లకి నేను ఇచ్చే సలహా ఏంటంటే.. నాకంటే రోల్ మోడల్ ఈ ప్రపంచంలో ఎవరూ లేరు. నన్ను అమెరికన్ గవర్నమెంట్ గాంధీ అని అంటారు. మోడీ గవర్నమెంట్ మహాత్మా అని అంటారు. ఇంకొందరు అంబేద్కర్ అని అంటారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం కంటే గొప్పదేది ఏ ప్రపంచంలో ఏదీ లేదు. అలాంటి అంబేద్కర్‌తో నన్ను పోల్చుతారు' అంటూ ఎప్పటిలాగే సెల్ఫ్ డబ్బా కొట్టుకుని ప్రెస్ మీట్‌లో జోక్‌లు గట్టిగానే పేల్చారు కేఏ పాల్.

## ప్రియుడితో ఇనయ సుల్తానా బ్రేకప్.!

శ్రీ అరులోకం కొప్పిశెట్టి చక్రధర నాయుడుతో ఇన్నాళ్లు సాగించిన బంధానికి ముగింపు పలికినట్టే ఉంది ఇనయా సుల్తానా. శ్రీ అరులోకం కొప్పిశెట్టి చక్రధర నాయుడా?? మళ్లీ వీడెవడూ ఇనయ సుల్తానా కొత్త బాయ్ ఫ్రెండ్‌నా డౌటానుమానం పడాల్సినపనిలేదు. ఆ పేరు పాత ప్రియుడిదే. గౌతమ్ కొప్పిశెట్టి పూర్తి పేరన్నమాట. ఇటీవల కాలంలో సోషల్ మీడియాలో గబ్బు లేపిన పెళ్లి కాని జంట ఏదైనా ఉందంటే అది ఇనయ, గౌతమ్‌ల జంటే. ప్రేమ పేరుతో విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ.. బెడ్ రూం ఫొటోలతో సహా నెట్‌లోపెట్టేశారు ఈ జంట.

"ఛీ ఛీ ఇదేం దరిద్రంరా బాబూ.. ప్రేమిస్తే ప్రేమించుకున్నారు మరీ ఇంత చెండాలమా? ఏకంగా బెడ్ రూం ఫొటోలను నెట్టింట్లో పెట్టేస్తున్నారు? ఈ కామకేళి ఎన్నాళ్లు సాగుతుందో మేమూ చూస్తాం కదా.. ఈ ఫొటోలు మీ డిలీట్ చేసినా.. మా దగ్గర మాత్రం భద్రంగా ఉంటాయి" అని ఇనయ ఫ్యూచర్‌ని ముందే ఊహించారు నెటిజన్లు. తన తాజా ప్రియుడు గౌతమ్ కొప్పిశెట్టితో బరితెగిస్తూ ఇనయ సుల్తానా వదిలిన ఫొటోలు, వీడియోలు అప్పట్లో పెనుదుమారం రేపాయి.

బీచ్‌లో.. బెడ్ రూం.. కిచెన్‌లో.. పబ్‌లో గబ్బులేపుతూ విచ్చలవిడిగా రొమాన్స్ చేసుకుంటూ వీళ్లు వదిలిన హాఫ్ న్యూడ్ ఫొటోలను చూసి బాబోయ్ ఇంత బరిస్తున్నారేంట్రా బాబూ.. వీళ్లు ఎక్కువ కాలం కలిసి ఉండే బాపతులా లేదు అని వీళ్ల సయ్యాటలపై చాలామంది సెటైర్లు వేశారు. అయితే నాలుగు నెలలు తిరిగేసరికి ఆ సెటైర్లే నిజం అయ్యాయి.

తన ప్రియుడు గౌతమ్‌కి బ్రేకప్ చెప్పేసినట్టు ఉంది ఇనయా సుల్తానా. ఆమె ఈమెకి బ్రేకప్ చెప్పాడో.. లేదంటే ఈమే అతనికి బ్రేకప్ చెప్పిందో ఏమో కానీ.. తాను సింగిల్ అంటూ విరహవేదనతో రగిలిపోతున్న వరుస పోస్ట్‌లను షేర్ చేసింది ఇనయా సుల్తానా. అంతేకాదు.. తన ప్రియుడితో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నింటినీ డిలీట్ చేసి పారేసింది. అటు గౌతమ్ కూడా.. ఇనయాతో పెనవేసుకుని ఉన్న ఫొటోలన్నీ డిలీట్ చేసి పారేశాడు.

నా లైఫ్, నా ఛాయిస్, నా ప్రాబ్లమ్స్, నా తప్పులు, నా పాఠాలు. మీరు నా గురించి మాట్లాడే ముందు మీ సొంత సమస్యలపై దృష్టిపెట్టండి. నా జీవితం గురించి చెప్పడానికి ఇది నీ కథ కాదు' అంటూ కొటేషన్లు రాస్తుంది ఇనయా. ఫైనల్‌గా బ్రేకప్ సింబల్ ఇవ్వడాన్ని బట్టి చూస్తే.. ప్రియుడితో పెటాకులు అయ్యిందనే విషయాన్ని చెప్పకనే చెప్పింది.

ప్రస్తుతం ఇనయా సుల్తానా.. ఇయర్ ఎండింగ్ కావడంతో ఫారిన్ ట్రిప్‌లో ఉన్నట్టు ఉంది. అక్కడ హొటల్స్ రూం నుంచి ఫొటోలు, వీడియోలు వదలుతుంది. సింగిల్ గర్ల్.. సింగిల్ గర్ల్ అని. దీంతో మేం ముందే ఊహించాం కదా.. ఇలాంటిదేదో జరుగుతుందని. మీ రెచ్చిపోవడాలు చూసిన తరువాత.. బుద్ధిన్నోడు ఎవడూ కూడా మీరు కలిసి ఉంటారని మాత్రం అనుకోరు. చివరికి అదే అయ్యింది. ఇంతకీ తమ్ముడు (గౌతమ్) కనిపించడం లేదు.. బ్రేకప్ చెప్పేశావా? చెప్పే ఉంటావ్‌లే' అంటూ నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు.

ఇక ఇనయా, గౌతమ్‌లు ఆ మధ్య గోవా వెళ్లి.. బెడ్ రూంలో హాఫ్ న్యూడ్‌గా ఉండి.. రొమాన్స్ చేసుకుంటూ ఆ ఫొటోలను సోషల్ మీడియాలో వదిలారు. ఇవి సోషల్ మీడియాలో వైరల్ కావడంతో.. కేవలం మీ బంధం బెడ్ రూం వరకేనా? పెళ్లి గట్రాలు ఏమైనా ఉన్నాయా? అని యాంకర్ శివ లాంటోడు ఓ ప్రశ్న వేయగా.. అప్పట్లోనే ఈ యవ్వారం కొన్నాళ్ల వరకే అనేట్టుగా సమాధానం ఇచ్చాడు ఇనయ ప్రియుడు గౌతమ్.

పెళ్లా.. అబబ్బే.. అలాంటి ఉద్దేశం మాకు ఇప్పుడైతే లేదు. అయినా మేమిద్దరం చిన్నపిల్లలం. మా గోల్స్ అచీవ్ చేసిన తరువాత పెళ్లి చేసుకుంటేనే మాకు సంతృప్తి.. అప్పటి వరకూ మాకు ఇదే తృప్తి' అని అన్నాడు గౌతమ్. మా రిలేషన్ గురించి చాలామంది కామెంట్లు పెడుతున్నారు. వీళ్లు ఎంత కాలం కలిసి ఉంటారులే అని అంటున్నారు. వాటిని నేను కేర్ చేయను. అయినా మా రొమాంటిక్ ఫొటోలు బాగున్నాయి కదా చూసి ఆనందించాలి.. కానీ ఇలా బ్యాడ్ కామెంట్స్ పెట్టడం ఏంటి?

మాకు నచ్చిన పని మేం చేసుకుంటూ పోతాం.. ఎవరు ఏమనుకున్నా డోన్ట్ కేర్.. అయినా పెళ్లితో ఆపలేం.. మాది జన్మ జన్మల బంధం.. పెళ్లిని మంచిన బంధం.. ప్రస్తుతం మా ముందు ప్రేమించుకోవడం తప్పితే ఇంకేం కనిపించడం లేదు అంటూ వాళ్ల బంధాన్ని గురించి బహుచక్కగా చెప్పారు ఇనయ, గౌతమ్‌లు. ఇదిగో సరిగ్గా నాలుగు నెలలు అయ్యేసరికి ఫొటోలు డిలీట్..

బ్రేకప్ పోస్ట్‌లతో ఇలా దర్శనం ఇచ్చారు.



## అల్లు అర్జున్ టీమ్‌యే అన్నీ చూసుకుంటుంది..



సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో సోషల్ మీడియాలో పెద్ద ఎత్తున వీడియోలు వైరల్ అవుతున్నాయి. ఓవైపు తెలంగాణం సీఎం రేవంత్ రెడ్డి.. అల్లు అర్జున్‌పై చేసిన కామెంట్లు వైరల్ అవుతున్నాయి. మరోవైపు రేవతి భర్త తన బిడ్డ శ్రీతేజ్‌ని అల్లు అర్జున్ అన్ని విధాలుగా ఆదుకున్నారంటూ మీడియాతో చెప్పారు. అలానే తమని బన్నీ టీమ్ బెదిస్తుందని వస్తున్న వార్తలను ఆయన ఖండించారు. ఈ ఘటన జరిగినప్పటి నుంచి అల్లు అర్జున్ టీమ్ ఎంతో సాయం చేసిందన్నారు. నేషనల్ వైడ్‌గా అల్లు అర్జున్ కేసు విషయం పెద్ద సంచలనంగా మారిన సంగతి తెలిసిందే. పుష్ప 2 ప్రీమియర్ షో సందర్భంగా హైదరాబాద్ సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాటలో రేవతి అనే మహిళ చనిపోయింది. ఇదే ఘటనలో ఆమె బిడ్డ శ్రీతేజ్ తీవ్రంగా గాయపడి ఆసుపత్రిలో కోమాలో ఉన్నాడు. ఇక ఈ కేసులో అల్లు అర్జున్‌ని అరెస్ట్ చేయడం, బెయిల్ రావడం, అసెంబ్లీలో ఈ ఘటనపై రేవంత్ రెడ్డి మాట్లాడటం ఇలా అన్నీ హాట్ టాపిక్ అయ్యాయి. అయితే ఈ ఆరోపణలన్నీ అల్లు అర్జున్ తోసిపుచ్చారు. అది యాక్సిడెంట్ అని కానీ నేను అక్కడ ఉండగా జరగడం వల్ల బాధ్యత వహిస్తూ ఆ కుటుంబాన్ని ఆదుకుంటానని పలుమార్లు హామీ ఇచ్చారు.

ఇక ఈ ఘటనపై సోషల్ మీడియాలో చాలా వీడియోలు వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా అసెంబ్లీ సాక్షిగా ఈ ఘటనపై మాట్లాడుతూ రేవంత్ రెడ్డి చేసిన కామెంట్లకి సోషల్ మీడియాలో గట్టిగా కౌంటర్లు పడుతున్నాయి. "థియేటర్‌లో ఓ మహిళ చనిపోతే ఆమె చనిపోయిన 11వ రోజు వరకూ హీరో కానీ నిర్మాతలు కానీ ఎవరూ కానీ ఆ కుటుంబాన్ని కానీ ఆసుపత్రిలో చావుబతుకుల్లో ఉన్న పిల్లవాడ్ని పరామర్శించలేదు.. ఇది ఏ రకమైన మానవత్వం" అంటూ రేవంత్ రెడ్డి అన్నారు. మరోవైపు ఇలాంటి కామెంట్లని రేవతి భర్త తాజాగా ఖండించారు. అలానే తనని అల్లు అర్జున్ టీమ్ బెదిరించిందంటూ వస్తున్న వార్తలని కూడా తోసిపుచ్చారు.

"నాకు అల్లు అర్జున్ టీమ్ నుంచి ఎలాంటి బెదిరింపులు రాలేదు. నిజానికి హాస్పిటల్‌లో చేరిన రెండో రోజు నుంచే మాకు బన్నీ సపోర్ట్ ఉంది. వాళ్ల మేనేజర్స్ వచ్చి అన్న చూసుకున్నారు. ప్రతిరోజూ వచ్చి హెల్త్ అప్డేట్ తీసుకుంటున్నారు. సర్జరీ అయ్యేవరకు వారే వచ్చి చూసుకున్నారు. ఇప్పటివరకు రూ. 10 లక్షలు కూడా ఇచ్చారు. ఇంకో రూ. 15 లక్షలు కూడా అరెంజ్ చేస్తామని హామీ ఇచ్చారు.

ప్రస్తుతం అన్ని వారే చూసుకుంటున్నారు. డాక్టర్స్ కూడా మమ్మల్ని డబ్బులు ఏం అడగడం లేదు. బాబుకు ఎలాంటి చికిత్స చేసినా మాకు చెప్పే చేస్తున్నారు. శ్రీతేజ్ ఎంత త్వరగా కోలుకొంటే అంత బావుంటుందని అందరూ కోరుకుంటున్నాను. నేను రెండో రోజు నుంచి చెప్తునే ఉన్నాను.. ఇందులో అల్లు అర్జున్ తప్పేమి లేదు.. కావాలంటే నేను కేసు వెనక్కి తీసుకుంటానని. అది ఎవరూ బెదిరించడం వలన కాదు.. మా వల్ల పాపం అతను జైలుకు వెళ్తున్నాడు అంటే మాకు ఏదోలా ఉంది. నా బిడ్డ విషయంలో నాకున్న కోరిక ఒకటే.. వాడు పూర్తిగా కోలుకొని ఇంటికి వచ్చే వరకూ వారి సపోర్ట్ ఇలానే ఉండాలి.. అది చాలు." అంటూ రేవతి భర్త అన్నారు.

ఇప్పుడు ఈ వీడియోని.. రేవంత్ రెడ్డి వీడియోతో పక్కపక్కన వేసి తెలంగాణ ప్రభుత్వానికి కౌంటర్లు ఇస్తున్నారు బన్నీ ఫ్యాన్స్. అసెంబ్లీలో సీఎం చెప్పింది ఇది.. అసలు నిజం ఇది అంటూ క్యాప్షన్స్ పెట్టి మరీ వీడియోని ట్రెండ్ చేశారు.